# తెలుగుదేశం పార్టీలో చేరిన వెలిగొండకు చెందిన 16 కుటుంబాలు

## - కండువాలు కప్పి ఆహ్వానించిన టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

**ఉరవకొండ, మార్చి 1 ప్రభాతవార్త**


టీడీపీలో చేరిన వారితో ఆ పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

మండల పరిధిలోని వెలిగొండ గ్రామానికి చెందిన 16 కుటుంబాలు వై.ఎస్సార్ కాంగ్రెస్ పార్టీను వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. మండల పరిధిలోని పెద్దకౌకుంట్ల గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు పార్టీలో చేరిన వన్నూరుస్వామి, మహేంద్ర, పవన్, యన్నప్ప, అంజి, ప్రభాకర్, నాగరాజు, చాబాల సిద్దప్ప, ఓబులేసు, సిద్దప్ప, నరసింహులు, ఓబులేసు, మునిస్వామి, ఓబులేసు, చిన్న యన్నప్ప, నాగేంద్ర తదితరులకు కండువాలుకప్పి సాదరంగా ఆహ్వానించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ వెలిగొండ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో చిన్నారి మృతి

**రామగిరి, మార్చి 1 ప్రభాతవార్త**



మృతి చెందిన చిన్నారి వర్షిత (ఫైల్‌ఫోటో) , సంఘటన స్థలంలో గాయపడిన రఘువీరా, సంధ్యలు

మండల సరిహద్దున జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చిన్నారి వర్షిత (3) మృత్యువాత పడింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రామగిరి గ్రామానికి చెందిన రఘువీరా ద్విచక్ర వాహనంలో అనంతపురంకు వెళ్తుండగా ఇదే గ్రామానికి చెందిన సంధ్య తన కుమార్తె వర్షితను తీసుకుని అతని బైకులో బయల్దేరి వెళ్లింది. అయితే జాతీయ రహదారి వద్దకు రాగానే వేగంగా వెళ్తున్న కంటైనర్ వెనుక రఘువీరా కూడా వెళ్తున్నారు. అయితే కంటైనర్ దాబా వద్ద ఆపే ప్రయత్నం చే శాడు. దీంతో ద్విచక్ర వాహనంలో వేగంగా వె ళ్తున్న రఘువీరా కంటైనర్ వెనుక భాగంలో ఢీ కొట్టాడు. వెంటనే స్థానికులు గమనించి వారిని రక్షించే ప్రయత్నం చేశారు. కొన ఊపిరితో ఉ న్న చిన్నారి వర్షితను, తీవ్రంగా గాయపడిన సంధ్యను ఓ ప్రైవేట్ వాహనంలో అనంతపురం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో వర్షిత మృతి చెందింది. రఘువీరాను 108 ద్వారా అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరి పరిస్థితి కూడా ఆందోళన కరంగా ఉండటంతో కర్నూలుకు తీసుకెళ్లాలని వైద్యులు సూచించినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటనా స్థలానికి ఎస్ఐ వెంకటేశ్వర్లు చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన కంటైనర్ ఆపకుండా వెళ్లడంతో ఆ వాహనాన్ని పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు.

# నేడు సూర్యనారాయణస్వామి ఆలయంలో బియ్యం బహిరంగ వేలం

## -సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య

**ఉరవకొండ, మార్చి 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బూదగవి గ్రామంలోగల సూర్యనారాయణస్వామి ఆలయంలో గత నెల 16న జరిగిన రథసప్తమి వేడుకల సందర్భంగా స్వామివారికి కానుకల రూపంలో భక్తులు సమర్పించిన బియ్యాన్ని ఈనెల 2వ తేదీన శనివారం (నేడు) దేవాదాయశాఖ అధికారులు, గ్రామస్థుల సమక్షంలో బహిరంగవేలం నిర్వహించడంజరుగుతుందని సమూహ ఆలయాల కార్యనిర్వహణఅధికారి అంగదాల క్రిష్ణయ్య తెలిపారు. శుక్రవారం ఆయన ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వేలంలో పాల్గొనదలచినవారు 2వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.

# ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి నోటిఫికేషన్

## - వివరాలు వెల్లడించిన ప్రిన్సిపాల్ డి.ప్రశస్తకుమారి

**ఉరవకొండ, మార్చి 1 ప్రభాతవార్త**


ప్రిన్సిపాల్ డి.ప్రశస్తకుమారి

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాలకై పాఠశాల విద్యా కమీషనర్ నోటిఫికేషన్ విడుదల చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ డి.ప్రశస్తకుమారి తెలిపారు. శుక్రవారం ఆమె విలేఖరులతో మాట్లాడారు. 6వ తరగతిలో విద్యార్థులను చేర్చుకోవడానికిగాను ఏప్రిల్ 21వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు విద్యార్థులకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షకు హాజరు కాదలచిన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు నెట్ బ్యాంకింగ్/క్రెడిట్/డెబిట్ కార్డులను వినియోగించి పేమెంట్ గెట్‌వే ద్వారా పరీక్ష రుసుమును చెల్లించాల్సి ఉంటుందన్నారు. పరీక్ష రుసుము చెల్లించగానే ఒక జనరల్ నంబర్ కేటాయించబడుతుందని ఆ జనరల్ నంబర్ ఆధారంగా ఏదేని ఇంటర్‌నెట్ సెంటర్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. సిఎస్ఇ.ఎపి.జిఓవి.ఇన్, ఎపిఎంఎస్. ఎపి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పరీక్షరుసుమును ఓసీ,బీసీవిద్యార్థులు 150 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 75 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్షలో ఓసీ, బీసీవిద్యార్థులు 35మార్కులు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కనీసం 30 మార్కులు పొంది ఉండాలన్నారు. ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన విద్యార్థులు 01-09-2012 నుండి 31-08-2014 మధ్య జన్మించి ఉండాలని ప్రిన్సిపాల్ డి.ప్రశస్తకుమారి వివరించారు.

# ఆదర్శ పాఠశాల ప్రవేశం, విద్యార్థుల భవితకు సోపానం

**పుట్టపర్తి రూరల్ మార్చి 01 ప్రభాతవార్త**

ఆదర్శపాఠశాలల్లో ప్రవేశం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహద పడుతుందని అందుచేత రాష్ట్రవ్యాప్తంగా ఆరవ తరగతి ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకుని ప్రతిభ ఆధారంగా ప్రవేశాలు పొందాలని పాఠశాలల విద్యా కమీషనర్ సుకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ఆరవ తరగతి ప్రవేశానికి ఏప్రిల్ నెల 21 న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఏ మండలంలో ఆదర్శ పాఠశాల ఉన్నదో అదే పాఠశాలలోనే ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని,ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుండి 12 వరకు నిర్వహిస్తారన్నారు.ఈ ప్రవేశపరీక్షకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తారని,ఐదో తరగతి స్థాయిలో తెలుగు,ఇంగ్లీష్ మీడియంలో నిర్వహిస్తారని,పరీక్షా రుసుము ఓసీ,బీసీ లకు 150 రూపాయలు.ఎస్సీ,ఎస్టి లకు 75 రూపాయలు గా నిర్ణయించారన్నారు.పాఠశాలలో ప్రవేశం కోసం కనీసం 30 మార్కులు పొందాల్సి ఉంటుందని తెలిపారు.కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# న్యాయ సాధన సభ కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది

## - విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ పొడపాటి రామానాయుడు

**ఉరవకొండ, మార్చి 1 ప్రభాతవార్త**


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఇంచార్జ్ పొడపాటి రామానాయుడు, సీపీఎం పార్టీ నాయకులు

గతనెల 26వ తేదీన అనంతపురంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ సాధన సభ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపిందని పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పొడపాటి రామానాయుడు తెలిపారు. వజ్రకరూరు మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన సీపీఎం నాయకులతో కలిసి మాట్లాడారు. పొడపాటి రామానాయుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపై ప్రజలు విసుగు చెంది కాంగ్రెస్ వైపు చూస్తున్నారని పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. విభజన హామీలైన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైల్వే జోన్‌లతోపాటు పెద్ద పరిశ్రమలు రావాలన్నా, ఉన్న పరిశ్రమలు ప్రైవేటుపరం కాకుండా ఉండాలన్నా అది ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి నెలకు 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం లాంటి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌వర్మ, సీపీఎం పార్టీ వజ్రకరూరు, ఉరవకొండ మండలాల కార్యదర్శులు విరుపాక్షి, మధుసూదన్, సీనియర్ నాయకులు రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియా శీన, రేగటి చెన్నప్ప, హోతూరు లింగన్న, పోసా రాము, బి.సుంకన్న, కుమారస్వామి, పాల్తూరు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత శిబిరంలో డిగ్రీ విద్యార్థిని శిరీష ప్రతిభ

## - అభినందించిన ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

**ఉరవకొండ, మార్చి 1 ప్రభాతవార్త**


విద్యార్థిని కుమ్మర శిరీషకు సర్టిఫికేట్, షీల్డు అందిస్తున్న ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం బీఎస్సీ చదువుతున్న కుమ్మరి శిరీష అనే విద్యార్థిని జాతీయ సమైక్యత శిబిరంలో ప్రతిభ కనబరిచిందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ తెలిపారు. కర్నాటక రాష్ట్రం ఖానాపూర్ జిల్లా బెలగావిలో గతనెల 20 నుండి 26 వరకు జాతీయ సమైక్యతా శిబిరం జరుగగా శిరీష ప్రశంసా పత్రం, షీల్డును సాధించిందని శుక్రవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విద్యార్థినిను అభినందించారు. భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబర్చి కళాశాల పేరు ప్రతిష్టలను పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎఅల్తాఫ్, అధ్యాపకులు డా॥కె.చంద్రశేఖర్‌రెడ్డి, జె.క్రిష్ణవేణి, మంజుల, జేకేసీ మెంటర్ కె.పి.నాగేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 4న శ్రీ సత్యసాయి జిల్లాకు చంద్రబాబు

## - చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

## - పెనుకొండ టిడిపి అభ్యర్థి సవిత

**పెనుకొండ, మార్చి 1 ప్రభాతవార్త**


పెనుకొండ టిడిపి అభ్యర్థి సవిత

ఈ నెల 4న చంద్రబాబునాయుడు పెనుకొండ పర్యటనను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ పెనుకొండ అభ్యర్థి సవిత అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో తెలుగుదేశంపార్టీ కోఆర్డినేటర్ రవీంద్రతో కలిసి ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రా కదలిరా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం పెనుకొండ కియా కార్ల పరిశ్రమ ఎదురుగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఉన్న తెలుగుదేశం పార్టీ శ్రేణుల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పార్టీ పదవులు ఉన్న ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పాల్గొని రా కదలిరా కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సోమన్నపల్లి మాజీ జడ్పిటిసి వెంకటరమణ, మండల పార్టీ మాజీ కన్వీనర్ శ్రీరాములు, మాజీ సర్పంచు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే కార్యక్రమంపై అవగాహన సదస్సు

**విడపనకల్లు, మార్చి 1 ప్రభాతవార్త**


ల్యాబ్‌లో రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ప్రాథమి క ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ఉరవకొండ డివిజన్ మలేరియా నివారణాధికారి భక్తుల కోదండరామిరెడ్డి హాజరై ఫ్రైడే డ్రైడే కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం స్థానిక మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో డ్రైనేజి వ్యవస్థ ద్వారా తలెత్తే ఇబ్బందుల గురించి చర్చించారు. అలాగే ఈ నెల 3వతేదీ ఆదివారం జరగనున్న పల్స్‌పోలియో కార్యక్రమం ఏర్పాట్లపై పరిశీలించారు. మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యసిబ్బంది పనితీరును, ల్యాబ్‌లోనిరికార్డులను పరిశీలించారు. ప్రతిబుధ, శనివారాల్లో గ్రామాల్లో పనిచేసే వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి రక్తపు నమూనాలు సేకించి ల్యాబ్‌లకు పంపుతున్నారా లేదా అన్న సమాచారాన్ని ల్యాబ్ టెక్నీషియన్‌ను అడిగి తెలుసుకున్నారు. రక్తపు నమూనాల రికార్డులను పరిశీలించి ఆసుపత్రి సిబ్బంది తగు సూచనలు సలహాలు పాటించాలని సూచించారు. ఇంటింటికి తిరిగి జాతీయ కీటక జనతా వ్యాధుల నియంత్రణ కరపత్రాలను వైద్య ఆరోగ్య సిబ్బంది పంపిణీ చేశారు.

# ఎవరికీ వడ్డీ మినహాయింపు ఇచ్చే పరిస్థితులు లేవు

## - కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు అధ్యక్షుడు చంగల మహేష్

**ఉరవకొండ, మార్చి 1 ప్రభాతవార్త**

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో తీసుకున్న రుణాలపై ఎవరికీ వడ్డీ మినహాయింపు ఇచ్చే పరిస్థితులు లేవని బ్యాంకు అధ్యక్షుడు చంగల మహేష్, పాలకవర్గ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. టౌన్ బ్యాంకులో గత ఏడాది నవంబర్ 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులు వచ్చి రుణాల విషయమై క్షుణ్ణంగా పరిశీలించి వడ్డీతో సహా రుణ మొత్తాలు ఎంతవుతాయని రికార్డుల్లో నమోదు చేసుకొని వెళ్లారన్నారు. కనుక ఇప్పుడున్నటువంటి పరిస్థితుల్లో సాధారణ, గృహ, బంగారం, ఇతరత్రా రుణాలపై ఎవరికీ ఎలాంటి వడ్డీ మినహాయింపు ఇచ్చే పరిస్థితులులేవని ఖతావారులు ఈ విషయాన్ని గమనించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**గుంతకల్లు టౌన్, మార్చి 1 ప్రభాతవార్త**


చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

పట్టణానికి చెందిన ఉమేరా సుల్తానా అనే మహిళకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 3 లక్షల రూపాయల చెక్కును శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి అందచేశారు. అనారోగ్యం కారణంగా మహిళ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంది. అనంతరం ఆమెముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే చొరవచూపి సిఎంరిలీఫ్‌ఫండ్ మంజూరయ్యేలా చూశారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రెండు పోలియో చుక్కలు జీవితానికి భరోసా

## - పల్స్‌పోలియోపై అవగాహన ర్యాలీ

**విడపనకల్లు, మార్చి 1 ప్రభాతవార్త**


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఈ నెల 3వతేదీ ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర అన్నారు. పల్స్‌పోలియోపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శు క్రవారం మండల కేంద్రంలో వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 0-5 సంవత్సరాలోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ నెల 3వతేదీన అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది పర్యటించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. పోలియో రెండు చుక్కలు నిండు జీవితానికి భరోసా అని పల్స్‌పోలియో కార్యక్రమాన్ని అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేంద్ర, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రమీలదేవి, సూపర్‌వైజర్లు మునెమ్మ, చిన్నకంబయ్య, హెల్త్ అసిస్టెంట్ నూర్‌మహమ్మద్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉమారాణి, ఎఎన్ఎం శివలక్ష్మి, ఆశా, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

## - జగనన్న ఆరోగ్య సురక్షలో ఎంపిపి కరణం పుష్పవతి

**విడపనకల్లు, మార్చి 1 ప్రభాతవార్త**


కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి పుష్పవతి

మండలంలోని చీకలగురికి గ్రామం లోని ప్రభుత్వ పాఠ శాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి కరణం పుష్పవతి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో పేద కుటుంబాలకు ఆరోగ్య భద్రతను కల్పించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేయడంతో ప్రజల ఆరోగ్యస్థితులు, ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చుకునే విధంగా జగనన్న పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి సిఎం జగన్‌తోనే సాధ్యమని ఎంపిపి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శివశంకర్‌నాయక్, పంచాయతీ రాజ్ విస్తరణాధికారి సత్యబాబు, పంచాయతీ సెక్రటరీ అబ్దుల్‌మునాఫ్, వైద్యాధికారి అనిల్, ఎంపిటిసి కొత్తపల్లి సురేఖ, వైద్య బృందం, వైసిపి నాయకులు మర్రిస్వామి, మహేష్, శ్రీనివాసులు, సునీల్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

## - మొదటి సంవత్సరం ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్షకు 40 మంది గైర్హాజరు

## - ఈనెల 18వ తేదీ వరకు కొనసాగనున్న ప్రధాన పరీక్షలు

**ఉరవకొండ, మార్చి 1 ప్రభాతవార్త**


పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల సందడి

ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం నుండి సజావుగా ప్రారంభమయ్యాయి. పరీక్షల కోసం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల జూనియర్ కళాశాలల్లో రెండు సెంటర్లు ఏర్పాటు చేశారు. తొలిరోజు మొదటి సంవత్సరం ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు, హిందీ, ఒకేషనల్ విద్యార్థులకు జనరల్ ఫౌండేషన్ కోర్సు పరీక్షకు బాలుర జూనియర్ కళాశాల సెంటర్ (కోడ్: 11206)లో 382 మందికిగాను 21 మంది గైర్హాజరుకాగా 361 మంది విద్యార్థులు హాజరయ్యారని సెంటర్ చీఫ్ లక్ష్మినారాయణరెడ్డి తెలిపారు. బాలికల జూనియర్ కళాశాల సెంటర్ (కోడ్: 11204)లో 333 మందికిగాను 19 మంది గైర్హాజరుకాగా 314 మంది విద్యార్థులు హాజరయ్యారని సెంటర్ చీఫ్ ప్రసాద్ తెలిపారు. కాగా పరీక్ష ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 2 గంటల వరకు జరుగగా ఉదయం 8 గంటలకే విద్యార్థులు సెంటర్లకు చేరుకోవడం కనిపించింది. ప్రధాన పరీక్షలు ఈనెల 18వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

# మడకశిర తేదేపా అభ్యర్థిని మార్చండి లేకపోతే ఓటమి తప్పదు

**మడకశిర మార్చి 01 ప్రభాతవార్త;**


మాట్లాడుతున్న యూనిట్ ఇంఛార్జ్‌లు

మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సునీల్‌కుమార్‌ను మార్చాలని లేకపోతే ఓటమి తప్పదని తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంఛార్జ్‌లు ఒక ప్రకటనలో తెలియజేశారు. స్థానిక బాలాజినగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గంలోని 47 మంది యూనిట్ ఇంఛార్జ్‌లు మాట్లాడుతూ నారాచంద్రబాబునాయుడు మడకశిర ఎస్సీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సునీల్‌కుమార్ ఎంపిక పట్ల పునరాలోచించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు. సునీల్‌కుమార్‌ను తప్పించి వేరే అభ్యర్థిని ఎంపిక చేయాలని లేని పక్షంలో తామంతా పార్టీ పదవులకు పార్టీ సభ్యత్వానికి మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని తెలిపారు. గత నాలుగున్నరేళ్లుగా పార్టీకి ఎంతో కష్టపడి పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా పార్టీ కార్యక్రమాలను చేయకుండా ఇతర పార్టీ నాయకులతో కలుస్తున్న వారిని ఎంపిక చేయడం ఎంత మాత్రం సమంజసం కాదని వారు అన్నారు. అభ్యర్థిని మార్చితే విజయమని లేకుంటే ఓటమి తప్పదని వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సునీల్‌కుమార్‌ను మార్చి వేరే ఎవరిని ఎంపిక చేసిన పనిచేస్తామని లేని పక్షంలో మూకుమ్మడిగా రాజీనామాలు చేసి మేము ఇంట్లో ఉంటామని వారు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం

## - ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పొడపాటి రామానాయుడు

**విడపనకల్లు, మార్చి 1 ప్రభాతవార్త**


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పొడపాటి రామానాయుడు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గుంతకల్లు బ్రాంచ్ కెనాలు కార్యాలయం ఆవరణలో మండల కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీ నాయకుతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా, రైల్వే జోన్లు, పెద్ద పరిశ్రమలు రావాలన్న, ఉన్న పరిశ్రమలు ప్రైవేటు పరం కాకుండా వుండాలన్నా కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే పార్టీ మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, సిపిఐ జిల్లా ఎగ్జిక్యూటీవ్ మెంబర్ మల్లికార్జున, నియోజకవర్గం కార్యదర్శి చెన్నరాయుడు, శ్రీకాంత్‌వర్మ, నెట్టం మధు, రంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రేగాటి చెన్నప్ప, హోతూరు లింగన్న, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, సుంకన్న, కుమార్‌స్వామి, పాల్తూరు హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల యందు ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తు ఆహ్వానం

**అమరాపురం,మార్చ్ 1,ప్రభాతవార్త:**


ప్రిన్సిపల్ ఓబులపతి

మండల పరిధిలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల చందు 2024-25 సంవత్సరమునకు గాను 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఓబులపతి తెలిపారు.మార్చి 31వ తేదిలోపు అసక్తిగల విద్యార్థులు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.ఎస్సీ,ఎస్టీలు 75 రూపాయలు,ఓ.సీ,బీసీలు 150 రూపాయల వంతున ప్రవేశరుసుము చెల్లించి ఆన్లైల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 21వ తేదిన అమరాపురం ఆదర్శ పాఠశాల యందు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించబడునని ఆయన తెలిపారు.పూర్తి వివరాల కోసం ఆదర్శ పాఠశాల కార్యాలయం నందు పనివేళలో సంప్రదించాలని ఆయన కోరారు.

# అభ్యర్థిని మార్చకపోతే టీడీపీ పరాభవం తప్పదు

## - టీడీపీ యువ నాయకుడు జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు కరిదాసనహట్టి కాంతరాజు

**అమరాపురం,మార్చ్ 1,ప్రభాతవార్త:**


మాట్లాడుతున్న కరిదాసనహట్టి కాంతరాజు దృశ్యం

మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఎల్ల వేళలా అందుబాటులో ఉండి ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామిని సంప్రదించకుండా టీడీపీ అభ్యర్థిని ఎంపిక చేయడం దారుణమని ఇలా అయితే ఘోర పరాభవం తప్పదని జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు,టిడిపి యువ నాయకుడు కరిదాసనహట్టి కాంతరాజు పేర్కొన్నారు.బెంగళూరు టిడిపి ఫోరం సభ్యుల సభ్యుల సమక్షంలో ఆయన మాట్లాడుతూ పార్టీని గత ఐదు సంవత్సరాలుగా ఎంతో వ్యయ ప్రయాసలతో పాటు ఆర్థిక భారాన్ని కూడా మోసుకుని అధికార వైకాపా పార్టీ అగడాలను ఎండగట్టి,తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేసిన గుండుమల తిప్పేస్వామి నాయకత్వంలో పార్టీ అభ్యర్థిత్వాన్ని జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించక పోవడం దారుణం అన్నారు.ప్రస్తుతం మడకశిరలో టీడీపీ విజయకేతనం ఎగురవేయాలంటే గుండుమల నాయకత్వం ఎంతో అవసరమన్నారు.ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ పునరాలోచించి అభ్యర్థి మాజి ఎమ్మెల్యే ఈరన్న తనయుడు సునీల్ కుమార్‌ను తప్పించి కొత్త అభ్యర్థిని గుండుమల తిప్పేస్వామి సారథ్యంలో ఎంపిక చేస్తే తప్పకుండా విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఇంటర్ పరీక్షలకు తొలిరోజు 363 మంది విద్యార్థులు గైహాజర్.

## - జిల్లావ్యాప్తంగా 41 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**సత్యసాయి జిల్లా(వైద్యం) మార్చి01 , ప్రభాతవార్త**


వివరాలను తెలుపుతున్న ఆర్ఐఓ సురేష్‌బాబు

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటర్ పరీక్షలకు సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 41 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను 11,802 మంది విదార్థులు వ్రాయవలసి ఉండగా 11,439 మంది మాత్రమే వ్రాశారని,మిగిలిన 363మంది విద్యార్థులు గైహజరైనట్లు రీజనల్ ఇంటర్ బోర్డు అధికారి సురేష్‌బాబు(ఆర్ఐఓ) పరీక్షల అనంతరం పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రథమ,ద్వితీయ సంవత్సరములకు గాను 22,514మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయబోతున్నారన్నారు.అందులో భాగంగా మొదటి సంవత్సరం జనరల్ కేటగికి గాను 10,348మంది హాజరు కావాల్సి ఉండగా 10,072మంది మాత్రమే హజరయ్యారని మగతా276 మంది గైహజరయ్యారని తెలిపారు.అలాగే వృత్తివిద్యా కోర్సులకు గాను 1454మంది వ్రాయవలసి ఉండగా 1367మంది మాత్రమే వ్రాశారని,మిగతా87 మంది గైహజరయ్యారని పేర్కొన్నారు.41 పరీక్షా కేంద్రాలలో 12 పరీక్షాకేంద్రాలలో జనరల్ మరియు వృత్తివిద్యా పరీక్షలు నిర్వహిస్తున్నామని,మగిలిన 29కేంద్రాలలో జనరల్ కోర్సుల పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.ప్రతి పరీక్ష కేంద్రంలోనూ విద్యార్థులకు కావలసిన మౌలికసదుపాయాలు,త్రాగునీరు,ఫ్యాన్లు,లైట్లు ఏర్పాటు చెయ్యడం జరిగిందని,ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని,సీసీ కెమెరాలతో ఆన్లైన్ స్ట్రింగ్ ద్వారా బోర్డ్ ఆఫ్ ఇంటర్‌మీడియట్ కు అటాచ్మెంట్ చేయడం జరిగిందని,పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండ గట్టి పోలిస్ బందోబస్తు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.

# పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన తహశీల్దారు, ఎంపిడిఓ

**అగళి, మార్చి 1 ప్రభాతవార్త:** అగళి ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తహశీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్‌లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి మాస్ కాపింగ్‌లేకుండా విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. రెండు మూడు గదుల్లో పరీక్ష రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు.

07ATP01_07ATP01.qxd 01-03-2024 PM 10:33 Page 1



## శ్రీచౌడేశ్వరిదేవి ఆలయం ప్రారంభోత్సవం



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

యాడికి, మార్చి 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సంతమార్కెట్‌లో నూతనంగా నిర్మించిన శ్రీచౌడేశ్వరి దేవి ఆలయం, శ్రీచౌడేశ్వరి దేవి విగ్రహప్రతిష్ఠ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, ఉపసర్పంచు కాసా చంద్ర మోహన్, బ్రహ్మానందరెడ్డి, ఎంపిటిసిలు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, మండల ప్రధాన కార్యదర్శి కోట చౌదరి, సోషల్ మీడియా మండల కన్వీనర్ పఠాన్‌ఫరూక్, పెద్దరాజు, ఆలయ నిర్మాణ సహాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## వివాహవేడుకలకు హాజరైన హర్షవర్ధన్‌రెడ్డి



వధూవరులతో కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, మార్చి 1 ప్రభాతవార్త

పట్టణంలో శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుకలకు యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో ఆయనతో పాటు పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాయలచెరువులో గడపగడపకు కార్యక్రమం

యాడికి, మార్చి 1 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న హర్షవర్ధన్‌రెడ్డి

మండలంలోని రాయల చెరువు గ్రామంలో శుక్రవారం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. బోయవీధి, ఉప్పరవీధి, సివిఆర్ కాలనీ, తదితర కాలనీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. సంక్షేమ పథకాలు తిరిగి రావాలంటే మరోమారు జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాల రమేష్‌బాబు, బ్రహ్మానందరెడ్డి, తలారి నాగేష్, రషీద్, మోటుపల్లి రవికాంత్‌చౌదరి, శివయ్య, ఉపేంద్రగౌడ్, మధు, మహేంద్ర, హనుమంతరెడ్డి, జిలాన్, సంజీవరాయుడు, నాగసుబ్బయ్య పాల్గొన్నారు.

## కుక్కలు, కోతుల నుండి కాపాడాలని వినతి

పుట్లూరు, మార్చి 1 ప్రభాతవార్త



వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

మండలంలోని అరకట వేముల గ్రామంలో కుక్కలు, కోతుల నుండి వృద్ధులు, పిల్లలను కాపాడాలని గ్రామ సచివాలయం కార్యదర్శికి శు క్రవారం సిపిఐ నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి పెద్దయ్య మాట్లాడుతూ గురువారం రాత్రి ఇద్దరిని, శు క్రవారం మరో ముగ్గురిపై కుక్కలు దాడి చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కుక్కలు, కోతులను పట్టించి అటవీ ప్రాంతాల్లో వదలాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబుళపతి, పెద్దకొండయ్య, ఆదిశేషు, ఆదెన్న, గురవరెడ్డి, గండి ఆంజనేయ, అంజనమ్మ, అంకాలమ్మ, సౌజన్య, నాగమునయ్య, వెంకటరాముడు, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## శిక్షణా కార్యక్రమానికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు



శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు

యల్లనూరు, మార్చి 1 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ శిక్షణా కార్యక్రమానికి యల్లనూరు మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.

## సొంత ఖర్చుతో తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టిన జె.సి



మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, మార్చి 1 ప్రభాతవార్త

పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తకూడదని వేసవికాలాన్ని దృష్టిలో వుంచుకుని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి సొంత ఖర్చుతో తాగునీటి పైపులైన్‌కు మరమ్మతు పనులు చేపట్టారు. పెన్నానదిలో తాగునీరు అందించే అరవింద పంప్‌హౌస్‌కు చెందిన పైపులైన్ లీకేజి అవుతుందని మున్సిపల్‌చైర్మన్ దృష్టికి రావడంతో వెంటనే కౌన్సిలర్లను అక్కడికి పంపి తాగునీటి సమస్య తలెత్తకుండా మరమ్మతు పనులు చేయించారు.

## నాటకం ద్వారా హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన

తాడిపత్రిఅర్బన్, మార్చి 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, ఎఇఒ ఎస్‌పియు తాడిపత్రి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని పుట్లూరు రోడ్డులో జంగం శ్రీనివాసులు కళాజాత బృందం వీధి నాటకం ద్వారా హెచ్‌ఐ, ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది. ఎలా వ్యాపిస్తుంది, ఎయిడ్స్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియచేశారు. ఈ ప్రాజెక్ట్ మేనేజర్ జగన్నాథరెడ్డి, ఎఎన్‌ఎం వరలక్ష్మి, ఎంటి విహాన్, రాజశేఖర్, పియు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కమీషనర్‌ను కలిసిన టిడిపి కౌన్సిలర్లు



కమీషనర్‌కు పుష్పగుచ్ఛం అందచేస్తున్న టిడిపి కౌన్సిలర్ల

తాడిపత్రిఅర్బన్, మార్చి 1 ప్రభాతవార్త

తాడిపత్రి మున్సిపాలిటీ నూతన కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రామ్మోహన్‌ను శుక్రవారం టిడిపి కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా కొన్ని సమస్యలను వారు కమీషనర్‌కు వివరించారు. తాడిపత్రి ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యలను త్వరగా పరిష్కరించాలని అలాగే మున్సిపాలిటీలో మౌళిక సదుపాయాలపై దృష్టి సారించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## వైసిపి నాయకున్ని పరామర్శించిన హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, మార్చి 1 ప్రభాతవార్త



చికిత్స పొందుతున్న వైసిపి నాయకున్ని పరామర్శిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

ప్రమాదవశాత్తు కిందపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని వెంకటాంపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు చంద్రమోహన్‌రెడ్డిని శుక్రవారం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని హర్షవర్ధన్‌రెడ్డి ఆకాంక్షించారు.

## ఆపదలో వున్న రాజేష్‌కు ఆర్థిక సాయం



చికిత్స పొందుతున్న రాజేష్

బాధితుని కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, మార్చి 1 ప్రభాతవార్త

పట్టణంలోని భగత్‌సింగ్ 30వవార్డుకు చెందిన రాజేష్ చికిత్స కోసం యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. రాజేష్ గత నెలలో ఆటో నుండి బియ్యం బస్తాలను దించుకుంటున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. రాజేష్‌కు స్థానికంగా వైద్యపరీక్షలు చేయించి అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి రాజేష్ మెదడులో రక్తం గడ్డ వుందని అతనికి చికిత్స అందించాలని బెంగుళూరుకు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో శస్త్ర చికిత్స డబ్బుతో కూడుకున్న విషయం కావడంతో కుటుంబసభ్యులు మనోవేదనకు గురయ్యారు. రాజేష్ స్నేహితుల ద్వారా విరాళాలు సేకరించారు. ప్రస్తుతం రాజేష్ బెంగుళూరులో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి శుక్రవారం వారి నివాసం వద్దకు వెళ్లి లక్ష రూపాయలను రాజేష్ సోదరుడు శ్రీకాంత్, కుటుంబసభ్యులకు అందచేశారు. దీంతో కుటుంబసభ్యులు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి పెద్దిరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

- సర్పంచ్ పంచరత్నమ్మ



నల్లచెరువు, మార్చి 1, ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమానికి ఈ నెల 3వ తేదిన విచ్చేయుచున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని నల్లచెరువు మండల మేజర్ పంచాయతీ సర్పంచ్ పంచరత్నమ్మ పిలుపునిచ్చారు. ఈ పర్యటనకు కదిరి వైసిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ హాజరవుతారన్నారు. మండలంలో ఉన్నటువంటి వైసిపి నాయకులు, కార్యకర్తలు తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ పంచరత్నమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీరాజరాజేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు



తాడిపత్రిఅర్బన్, మార్చి 1 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో వెలసిన శ్రీరాజరాజేశ్వరీదేవి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం పురస్కరించుకుని ఉదయం అర్చ కులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకు మార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీబుగ్గ రామలింగేశ్వర స్వామికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

## వైసిపిలోకి వడ్డే నాగభూషణం చేరిక



ఎమ్మెల్యే సమక్షంలో వైసిపిలో చేరిన వడ్డే నాగ భూషణం

అమడగూరు, మార్చి 1 ప్రభాతవార్త

మండలంలోని బాలప్పగారిపల్లి గ్రామానికి చెందిన వడ్డే నాగభూషణం శుక్రవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వడ్డే నాగభూషణం మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే దుద్దుకుంట గెలుపుకు సాయశక్తుల కృషి చేస్తానని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవితా శంకర్‌రెడ్డి, కన్వీనర్ సూరిరెడ్డి, స్థానిక వైసిపి నాయకులు రామిరెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రజల బాగోగుల కోసం పాటుపడే నాయకుడు కందికుంట

- ఎమ్మెల్యేగా గె లిపిస్తే ప్రాంత అభివృద్ధికి పాటుపడతారు
- ఎన్నికల ప్రచారంలో కందికుంట యశోధ దేవి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కందికుంట యశోధ దేవి

కదిరి, మార్చి 1 ప్రభాతవార్త

ప్రజల బాగుకోసం పాటుపడే నాయకుడు టిడిపి ఎ మ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ అని ఎ మ్మెల్యేగా గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడతారనికందికుంట యశోధ దేవి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 4వ వార్డు పరిధిలోని పలు కాలనీల్లో పర్యటించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి కందికుంట వెంకట రపసాద్ణఉ గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటికీ వెళ్లి వైకా ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. అనంతరం కందికుంట యశోధ దేవి మాట్లాడుతూ.. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కందికుంట వెంకట ప్రసాద్‌ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పతంలో నడిపిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటామన్నారు. గత 20 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ వారి కష్ట నష్టాలను తెలుసుకుంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇప్పటికే కందికుంట నారాయణమ్మ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి సిద్దంగా ఉన్నామని అందుకు తగిన ప్రణాళికలు రూపొందించామన్నారు. పార్టీలకు అతీతంగా కందికుంట అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించారని, ఎన్నికల్లో కందికుంటకు పెద్ద ఎత్తున మద్దతు తెలిపి గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు. వైకాపా ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి మరోసారి మోసం చేయడానికి ప్రజల్లోకి వస్తున్నారని, వారి మోసాలను ఎండగట్టాలన్నారు. గంపెడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైకాపా ఎందుకు ఆహామీలను విస్మరించారో నిలదీయాలని ప్రశ్నించారు. ప్రజల్లోకి వెళ్తున్నప్పుడు పెద్ద ఎత్తున అపూర్వ స్పందన లభిస్తోందని తెలిపారు. వైకాపా నిరంకుశ విధానాల పట్ల ప్రజలు విసిగిపోయారని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పరిపాలన క ఒనసాగిస్తారని, అందులో ఎ లాంటి సందేహం లే దన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమానంగా ముందుకు తీసుకెళ్తారన్నారు. వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి కుంటు పడిందని రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారై ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నా వైకాపా ప్రభుత్వంలో మాత్రం ఏ మాత్రం చలనం లేదన్నారు. 33వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి భూములను రాజధానులకు కేటాయిస్తే టిడిపి ప్రభుత్వ హయాంలో పనులు శరవేగంగా జరిగాయని, అధికారం మార్పిడి తర్వాత వైకాపా పార్టీ రాజధానిని సర్వనాశనం చేశారని ఆరోపించారు. ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడానికే మూడు రాజధానులు తెరపైకి తెచ్చారని ఆరోపించారు. రాజధాని ఏదో తెలియని పరిస్థితుల్లో ప్రజలు ఉ ండటం దౌర్భాగ్యం మన్నారు. కృష్ణ జలాలు హంద్రీనీవా ద్వాఅర అన్ని చెరువులకు కృష్ణ జలాలు తీసుకొస్తామని ప్రగల్భాలు పలికిన వైకాపా పెద్దలు నియోజకవర్గంలోని తలుపుల, గ ఆండ్లపెంట, నంబుల పూలకుంట మండలాలకు ఎందుకు జలాలు అందించలేకపోయారని తెలపాల్సిన బాధ్యత వైకాపా ప్రభుత్వంపై ఉందన్నారు, నీళ్ల లేక రైతన్నలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమని, తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత అన్ని మండలాల్లోని చెరువులకు నీరు అందించే బాధ్యత కందికుంట వెంకట ప్రసాద్ తీసుకుంటారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కదిరి నియోజకవర్గ బిజేపి ఎన్నికల కమిటీ ఇన్‌చార్జ్‌గా బార్ ఇంతియాజ్ అహ్మద్



దగ్గుబాటి పురందేశ్వరితో బార్ ఇంతియాజ్ అహ్మద్

నల్లచెరువు, మార్చి 1, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ కదిరి నియోజకవర్గ ఎన్నికల కమిటీ ఇన్‌చార్జ్‌గా బార్ ఇంతియాజ్ అహ్మద్‌ను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాకు ఈ పదవిని నియమించినందుకు రాష్ట్ర అద్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి, రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు బాజికి, సత్యసాయి జిల్లా అద్యక్షులు జిఎం శేఖర్ మరియు రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు తెలుపుతూ భారతీయజనతా పార్టీలోకి తనవంతు కృషి చేస్తానన్నారు.

## మొదలైన ఇంటర్మీడియట్ పరీక్షలు

-9 మంది విద్యార్థులు గైర్హాజరు

ముదిగుబ్బ, మార్చి 1 ప్రభాతవార్త

ముదిగుబ్బ మండల కేంద్రలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శు క్రవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 8.35 గంటలకే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి పంపారు. మొదటి రోజు తెలుగు, హిందీ, సాంస్క్రీట్ పరీక్షలు నిర్వహించారు. ఆయా పరీక్షలకు 134 మంది విద్యార్థులు హాజరు కావాల్సి వుండగా 125 మంది హాజరయ్యారు. 9 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్ హమీద్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ వరప్రసాద్‌లు తెలిపారు. డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షాకేంద్రాల్లో ఎలాంటి మాస్‌కాపియింగ్ జరగకుండా పకడ్బంధీగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## 15 మద్యం బాటిళ్లు స్వాధీనం

యల్లనూరు, మార్చి 1 ప్రభాతవార్త

మండలంలోని తిరుమలాపురం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న యోగానందరెడ్డి అనే వ్యక్తి వద్ద నుండి శుక్రవారం మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ గిరిబాబు తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి యోగానందరెడ్డిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఈ దాడుల్లో కానిస్టేబుళ్ల నాగరాజు, రవీంద్రారెడ్డి, వీర పాల్గొన్నారు.

## సంక్షేమం-అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్.మగ్బుల్



సమావేశంలో మాట్లాడుతున్న మగ్బుల్ అహ్మద్



ఓట్లను అభ్యర్థిస్తున్న వైసీపీ అభ్యర్థి మగ్బుల్

కదిరి, మార్చి 1 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల సంక్షేమం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని కదిరి వైఎస్ఆర్‌సిపి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్.మగ్బుల్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని తొమ్మిదవ వార్డులో కౌన్సిలర్ రేష్మనాసిర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేడు విద్యా దీవెన నిధులు విడుదల చేసిన సందర్భంగా వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం నాయకులు ఆధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసమే జగనన్న రెండవసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల అభివృద్దే జగనన్నతోనే సాధ్యం అన్నారు. వైఎస్ఆర్‌సిపి పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి మామకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు పట్టించుకోకుండా.. అంటు ధ్వజమెత్తారు. మోసం చేయడంలో చంద్రబాబును మించిన వారు లేరని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్, బాష్యా, ఎస్‌ఎండి ఇస్మాయిల్, సాదత్ అలీఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేముల పర్వనా ఫయాజ్, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాల్‌కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో క్రీడాపోటీలు



వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

కదిరి, మార్చి 1 ప్రభాతవార్త

అరుణ్‌కుమార్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని శ్రీ వివేకానంద డిగ్రీ, పిజి కళాశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ అధ్యక్షులు రామలింగారెడ్డి హాజరై వాలీబాల్ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యమవుతుందన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి సిద్దంగా ఉన్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు



సిసి కెమెరాను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్

అమడగూరు, మార్చి 1 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా శీతిరెడ్డిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి రోజు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు తెలుగు, హిందీ పరీక్షలు వ్రాశారు. మొత్తం 124 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి వుండగా 120 మంది హాజరు కాగా నలుగురు గైర్హాజరయ్యారు. సిసి కెమేరాల నిఘాలో విద్యార్థులు పరీక్షలు వ్రాశారు. పరీక్షల్లో ఎలాంటి మాస్ కాపియింగ్‌కు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించామని ప్రిన్సిపాల్ ప్రభాకర్, డిపార్ట్‌మెంటల్ అధికారి శశికళ తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికుని చేయూత



ఆర్థిక సాయం అందచేస్తున్న కార్మికులు

ఓబుళదేవరచెరువు, మార్చి 1, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బీసి కాలనికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు వెంకటేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగడంతో తోటి కార్మికులు ఆర్థిక సాయం చేసి చేయూతనందించారు. ప్రతి రోజూ కూలీ చేస్తే కుటుంబం గడవని పరిస్థితులు నెలకొనడంతో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రూ 7500 వెంకటేష్‌కు అందించి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పోరాటాల శ్రీరాములు, కుళ్లాయప్ప, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, కేశవ కార్మికులు శ్రీనివాసులు, సూర్యనారాయణ, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్‌స్కూల్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, మార్చి 1 ప్రభాతవార్త

ఏపి ఆదర్శ (మోడల్) పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో ప్రవేశాలను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో బి.వరలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3 నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 21న ఉదయం 10 నుండి 12 గంటల వరకు మండలాల్లోని మోడల్‌స్కూల్స్‌లోనే ఐదో తరగతి స్థాయి సిలబస్‌తో తెలుగు, ఇంగ్లీషు మీడియంలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఈ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమంలో మాత్రమే బోధిస్తారని, చదువుకోవడానికి ఎలాంటి ఫీజులు కట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రవేశ పరీక్ష కోసం ఓసి, బిసి విద్యార్థులు రూ.150లు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75లను మార్చి 2 నుంచి 31 వరకు ఆన్‌లైన్‌లో గేట్‌వే ద్వారా పరీక్ష రుసుము చెల్లించాలన్నారు. తద్వారా కేటాయించిన జనరల్ నెంబర్ ఆధారంగా ఏదైనా ఇంటర్నెట్ కేంద్రంలో సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

